క్లుప్తంగా

16న మున్సిపల్ సమావేశం



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజనీరాజశేఖర్

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ 2023–24 బడ్జెట్ సమావేశాన్ని ఈ నెల 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ మంగళవారం తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయంలో బడ్జెట్ పై అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో అకౌంటెంట్ ధనుంజయ్, మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



జాజిరెడ్డిగూడెంలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సందీప్‌కుమార్

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ డి. సందీప్‌కుమార్ కోరారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా జాజిరెడ్డిగూడెంలో మంగళవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మురుగుకాలువలు, వీధులను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్, మాగి నాగయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్‌గా రామదుర్గారెడ్డి

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్‌గా రామదుర్గారెడ్డిని మంగళవారం ప్రభుత్వం నియమించింది. తిరుమలగిరిలో పనిచేస్తున్న దండు శ్రీనివాస్ బదిలీపై వెళ్లారు. రామదుర్గారెడ్డి ప్రస్తుతం నల్లగొండ జిల్లా చిట్యాలలో మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్నారు. బదిలీపై తిరుమలగిరికి వచ్చారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా సందీప్‌కుమార్



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా మండల పంచాయతీ అధికారి డి.సందీప్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పనిచేసిన కతురోజు ఉమేష్ నల్లగొండ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సందీప్‌కుమార్ మాట్లాడారు. మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల సిబ్బంది, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు సీహెచ్. నర్సింహరాజు, ఎం.నవీన్, సీఓలు సంతోష, రేణుక, నవీన్ పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ రెడ్యానాయక్‌కు సన్మానం

అర్వపల్లి : గ్రామపంచాయతీల పదవీకాలం పూర్తికావడంతో నాన్యతండా గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ రెడ్యానాయక్‌ను మంగళవారం తండాలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ వార్డుసభ్యులకు కూడా సన్మానం చేశారు. కార్యక్రమంలో రాముడునాయక్, రమేష్, శ్రీను, శంకర్, గిరి, నాగు, వంశీ, రమేష్, వెంకన్న, గిరిజనులు పాల్గొన్నారు.

నీటి విడుదలకు నేడు చివరి గడువు

అర్వపల్లి : యాసంగి సీజన్‌కు గాను జిల్లాకు వస్తున్న గోదావరి జలాలు వారబందీ విధానంలో బుధవారం రాత్రి వరకు రానున్నాయని నీటిపారుదల శాఖ ఏఈ అమర్ తెలిపారు. తిరిగి మళ్లీ వారబందీ విధానంలో ఈనెల 22 నుంచి 29 వరకు నీళ్లు వస్తాయని, రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

కానిస్టేబుల్స్‌కు సన్మానం

మద్దిరాల : మద్దిరాల పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్స్ సీహెచ్ శ్రీనివాస్, నారాయణరెడ్డి, గుండాల సతీష్, సైదులును స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మధునాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌ఐ వెంకట్‌రెడ్డికి సన్మానం

నాగారం : నాగారం మండల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ పి.వెంకట్‌రెడ్డిని గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌ఐను సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ ఉన్నారు.



కానిస్టేబుల్స్‌ను సన్మానిస్తున్న ఎస్‌ఐ, సిబ్బంది

అడుగుకో గుంత.. ప్రజల చింత

- ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని నూతనకల్–తుంగతుర్తి రహదారి
- అధ్వానంగా ఉన్న రహదారిపై వెళ్లలేక ప్రయాణికుల అవస్థ
- రోడ్డు నిర్మాణం చేపట్టాలని వేడుకోలు



నూతనకల్–చిల్పకుంట్ల రహదారిపై గుంతలు



చిల్పకుంట్ల–సంగెం గ్రామాల మధ్య..

నూతనకల్ : నూతనకల్ మండల కేంద్రం నుంచి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి గత కొన్నేళ్ల నుంచి కనీస మరమ్మతులకు నోచుకోవడంలేదు. ఈ రహదారి మొత్తం శిథిలమై మట్టిరోడ్డును తలపిస్తోంది. మండల కేంద్రం నుంచి చిల్పకుంట్ల, వెంకెపల్లి, సంగెం గ్రామాల మధ్య సుమారు 8కిలో మీటర్ల మేర రహదారి అధ్వానంగా ధ్వంసమైంది. పాలకులు ఎన్నికల ముందు రోడ్డు అభివృద్ధి కోసం రూ.12కోట్లు మంజూరైనట్లు హడావుడి చేసి శిలఫలకం ఆవిష్కరించారు. కానీ ఆ తర్వాత నిధులు కేటాయించకపోవడం శోచనీయం. రహదారిపై అడుగుకో గుంత ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే ఈ రహదారి గుండా హైదరాబాద్‌కు వెళ్లే బస్సులను కూడా ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. అధ్వానంగా ఉన్న రహదారిపై కనీసం ఆటోలు కూడా ప్రయాణించడం కష్టంగా మారుతోంది. అంతేకాకుండా ప్రమాదాలు జరిగి ఎంతోమంది గాయపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగానే రహదారి అభివృద్ధికి నోచుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించి రహదారి నిర్మాణానికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై పీఆర్‌ఏఈ లావణ్యను వివరణ కోరగా రహదారి అభివృద్ధి కోసం అంచనా వేసి నిధుల మంజూరుకై ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినట్లు తెలిపారు.

నిర్మాణాన్ని వదిలేశారు



"రహదారి అభివృద్ధి పనులను పాలకులు, అధికారులు గాలికి వదిలేశారు. ఎన్నికల లబ్ధికోసమే గత పది సంవత్సరాల నుంచి రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు తప్పా ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. కనీసం నూతన ప్రభుత్వమైనా రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలి.

– తొట్ల ప్రభాకర్‌గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి

రోడ్డు పనులు చేపట్టాలి



"బతుకుదెరువు కోసం ఆటోను నడిపి జీవనం కొనసాగిస్తున్నాం. రహదారి శిథిలమై అడుగుకో గుంత ఏర్పడడం వల్ల తరచూ ఆటోలు చెడిపోతున్నాయి. వచ్చిన డబ్బులు ఆటోలను బాగు చేయించడానికే అవుతున్నాయి. ప్రభుత్వం స్పందించి రోడ్డు పనులు చేపట్టాలి.

– కూసు సందీప్, ఆటో డ్రైవర్, చిల్పకుంట్ల

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



వైష్ణవి కుటుంబాన్ని పరామర్శిస్తున్న హసేన్

భానుపురి : ఇటీవల భువనగిరి, సూర్యాపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల కళాశాలల్లో వరసగా విద్యార్థినులు మరణించిన ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది, మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమళ్ల హసేన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో దగ్గుపాటి వైష్ణవి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, మాలమహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బోయిల అఖిల్, న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏడిండ్ల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నర్సయ్య, సమతా సైనిక్ దళ్ సూర్యాపేట జిల్లా నాయకులు ఎడ్ల కళ్యాణ్, ఎలిజాల సురేష్, ఏడుకొండలు, తదితరులు వైష్ణవి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

స్టోన్ క్రషర్‌ను తనిఖీ చేసిన మైనింగ్ అధికారులు



క్రషర్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్‌పై సమీప గ్రామ ప్రజలు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం మైనింగ్, పోలీస్, రెవెన్యూ, పొల్యూషన్ అధికారులు సందర్శించి పరిశీలించారు. క్రషర్‌తో శబ్దం వల్ల ఇబ్బందులు పడుతున్నామని గ్రామాల ప్రజలు ఫిర్యాదు చయడంతో వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎస్‌జే రెడ్డి పేరుతో నిర్వహిస్తున్న ఈ క్రషర్ మిల్లుకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం కొలతలు చేస్తున్నామని, డంపు చేసిన మెటీరియల్ పరిశీలిస్తున్నామన్నారు. రెండు మూడు రోజుల్లో సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ నిర్వహిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో మైనింగ్ ఏడీ బీవీ వెంకటరమణ, తహసీల్దార్ రంగారావు, పొల్యూషన్ ఏఈఈ శంకర్ బాబు, డీఎస్పీ నాగభూషణం, మైనింగ్ ఆర్‌ఐ క్రిష్ణమరాజు, ఆర్‌ఐ రామారావు, సర్వేయర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అట్టహాసంగా స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు



బహుమతులతో విద్యార్థులు, నిర్వాహకులు

సూర్యాపేటటౌన్ : జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలను ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంఏఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు వేషధారణలతో నాటికల ప్రదర్శన, ఇంగ్లిష్‌లో మాట్లాడిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. స్పెల్ బీ విజార్డ్‌లో 30 ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి, డ్రామా పోటీలలో 18 పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. స్ట్రీమ్ 1లో మొదటి బహుమతి ఎం.రితికారెడ్డి (నెం.2 ప్రభుత్వ ఉన్నత పాఠశాల), ద్వితీయ బహుమతి ఎం.పవన్‌సూర్యా (తాళ్లసింగారం జెడ్పీహెచ్‌ఎస్), తృతీయ బహుమతి (జెడ్పీహెచ్‌ఎస్ గోరెంట్ల), స్ట్రీమ్ 2లో మొదటి బహుమతి ఇమాంపేట మోడల్ స్కూల్, ద్వితీయ బహుమతి కావ్య (బీసీ గురుకుల సింగారెడ్డిపాలెం), తృతీయ బహుమతి ఉదయ్‌కుమార్ (టీఎస్ ఎంఎస్ అనంతారం) సాధించారు. నాటక పోటీల్లో స్ట్రీమ్ 1లో ప్రథమ బహుమతి జెడ్పీహెచ్‌ఎస్ జలాల్‌పురం, ద్వితీయ బహుమతి జెడ్పీహెచ్‌ఎస్ మేళ్లచెర్వు, తృతీయ బహుమతి జెడ్పీహెచ్‌ఎస్ పెంచికల్‌దిన్నె, స్ట్రీమ్ 2లో ప్రథమ కేజీబీవీ తిరుమలగిరి, ద్వితీయ బహుమతి కేజీబీవీ మద్దిరాల, తృతీయ బహుమతి కేజీబీవీ గరిడేపల్లి విద్యార్థులు అందుకున్నారు. కార్యక్రమంలో ఏఎంఓ డి.జనార్దన్, హెచ్ఎం రేణుకాదేవి, ఎల్టా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ పబ్బతి వెంకటేశ్వర్లు, షహనాజ్, ఖాసీం, తరాల వెంకన్న, రవి, రమేష్, శ్రీనివాస్, పద్మశ్రీ, స్వప్న, వర్దెల్లి కృష్ణ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

స్పెల్ విజార్డ్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

సూర్యాపేట రూరల్ : జిల్లా కేంద్రంలోని ఎంఏఎం పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్ పోటీల్లో ఇమాంపేట ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్రీ హర్షిత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి.శంకర్‌నాయక్ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా స్పెల్ విజార్డ్ నిర్వాహకులు సుధీర్‌రెడ్డి, పబ్బతి వెంకటేశ్వర్లు, గైడ్ టీచర్ స్వప్నలను అభినందించారు.

16న సూర్యక్షేత్రంలో రథ సప్తమి వేడుకలు



ఎమ్మెల్యే మందుల సామేల్‌తో నాయకులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండ జ్యోతిస్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఈ నెల 16న జరిగే రథసప్తమి వేడుకలకు భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలని గ్రామ మాజీ సర్పంచ్‌లు పాలెల్లి సురేష్, జీడి వీరస్వామి కోరారు. ఉత్సవాల విజయవంతానికై మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. అలాగే ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్‌కు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రత్నం లక్షాజీ, గ్రామశాఖ అధ్యక్షుడు వేముల కొండ ఉప్పలయ్య, షేక్ రజాక్, బొడ్డు వెంకటనర్సు, ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కర్కాని వీరయ్య, ప్రవీణ్‌రెడ్డి, మారిపెద్ది అశోక్, ఇందుర్తి మధూకర్ రెడ్డి, కర్కాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకలపై ప్రచారం

జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం సూర్యక్షేత్రంలో ఈ నెల 16న జరిగే రథసప్తమి వేడుకల విజయవంతానికై మంగళవారం అర్వపల్లి, తిమ్మాపురంతోపాటు మండల వ్యాప్తంగా మైక్ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారాన్ని క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు కాకులారపు జనార్దనస్వామి ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గణపురం నరేష్, బాలమురళీకృష్ణ, గిరిధర్, మణికంఠ, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినంగా ప్రకటించడం హర్షణీయం



తిరుమలగిరి : సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు



తుంగతుర్తిలో ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజన నాయకులు

తుంగతుర్తి : గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15న సెలవు దినంగా ప్రకటించడం పట్ల హర్షణీయమని మండల గిరిజన నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించడంలో నిర్లక్ష్యం వహించిందని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు భూక్య మధు, లాకావత్ నర్సింహ, గుగులోతు దీప్లా నాయక్, భాస్కర్, బాలు, బద్రు, లోకేష్, కాల్‌రాం, హనుమ, గోపాల్, వెంకటేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఈ నెల 15వ తేదీన తిరుమలగిరిలో జరిగే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు ధరావత్ జమ్మిలాల్, అధ్యక్షుడు బానోతు రాములు కోరారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ జయంతికి ఎమ్మెల్యే సామేల్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బానోతు కిష్టునాయక్, రాజు నాయక్, మోహన్, రవి, రాజశేఖర్, లక్పతి, రామ్‌జా, సుధాకర్, భాస్కర్, జయపాల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గ సమావేశం నిర్వహించాలని నోటీసులు

నడిగూడెం : మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో ఈ నెల 29న పాలకవర్గ సమావేశం నిర్వహించాలని మంగళవారం డీసీఓ నామా శ్రీధర్ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేశారు. చైర్మన్ అక్రమాలకు పాల్పడుతున్నారని గత ఏడాది డిసెంబర్ 29న డీసీఓకు ఫిర్యాదు చేయడంతో జనవరి 20న ప్రత్యేక పాలకవర్గం సమావేశం నిర్వహించాలని డీసీఓ పాలకవర్గం సభ్యులకు నోటీసులు అందజేశారు. దీంతో చైర్మన్ ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టే తెచ్చుకోవడంతో ఆ సమావేశం నిలిచిపోయింది. మళ్లీ పలువురు పాలకవర్గ సభ్యులు హైకోర్టును ఆశ్రయించడంతో ట్రిబ్యునల్ ఇచ్చిన స్టేను కొట్టివేసింది. దీంతో ఈ నెల 29న పాలకవర్గ సమావేశం నిర్వహించాలని డీసీఓ నోటీసులు జారీ చేశారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి



దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు



దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు



ఆత్మకూరులో ప్రచారం చేస్తున్న నాయకులు



పెన్‌పహాడ్ : చీదెళ్లలో కరపత్రాల పంపిణీ..

దురాజ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందన్నారు. బీజేపీకి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా నాయకుడు గుగులోతు రాజారాం, రైతు సంఘం జిల్లా నాయకుడు బి.శ్రీను, మైనార్టీ నాయకుడు పాషా పాల్గొన్నారు.

పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలి

ఫిబ్రవరి 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని న్యూ డెమొక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల్లో రైతులు, కార్మికులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.లక్ష్మయ్య, బొడ్డు శంకర్, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పి.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న చేపట్టే గ్రామీణ బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, వ్యవసాయ కార్యాలయాల వద్ద ప్రచారం నిర్వహించారు. అదే విధంగా నెమ్మికల్లులో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు అవిరె అప్పయ్య, పోరెండ్ల దశరథ, శ్రీనివాస్‌రెడ్డి, వీరానాయక్, ఆరెంపుల దానియల్, జంపాల మల్లయ్య, యాతాకుల వెంకన్న, సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ కోరారు. మంగళవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుర్రం గోపాల్‌రెడ్డి, కొండమీది రాములు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన భారత్ బంద్, దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని అర్వపల్లిలో మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. బంద్‌కు కార్మికులు, అన్ని వర్గాలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, అబ్బులు, శంకర్, శేఖర్, సంపతి వెంకన్న, వేముల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఈ నెల 16న జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో భారత్ బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపెల్లి సైదులు, సహాయ కార్యదర్శి పులుసు సత్యం, కల్లెపల్లి భాస్కర్, పాల్వాయి కవిత, పోలోజు సైదులు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ఈ నెల 16న నిర్వహించే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘాల నాయకులు ఎస్‌కే బాబ్‌జానీ, మూరగుండ్ల మధు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రగతిశీల భవన, నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో బంద్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరికంటి సైదులు, వీరబాబు, రవి, వెంకన్న, హుస్సేన్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



మద్దిరాల : కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు



నూతనకల్‌లో..

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్లు గ్రామానికి చెందిన జంగ జానయ్య–అంజమ్మల కుమారుడు గౌతమ్‌కుమార్ జేఈఈ మెయిన్స్‌లో 97.36 శాతం మార్కులు సాధించాడు. 1 నుంచి 7 వరకు నెమ్మికల్లు పీజీఎఫ్ ప్రైవేట్ పాఠశాలలో చదివి 8 నుంచి ఇంటర్ వరకు సూర్యాపేటలోని జయ పాఠశాలలో చదివాడు. అతడు 10వ తరగతిలోనూ 10 పాయింట్లు సాధించాడు. 97.36 శాతం మార్కులు సాధించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గౌతమ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

చివ్వెంల : దురాజ్‌పల్లి శివారులోని ఎంఎస్‌ఆర్ సెంట్రల్ స్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థి డేనియల్ నిస్సీ జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబర్చాడు. ప్రస్తుతం విజయవాడలోని హ్యాపీవ్యాలీ స్కూల్‌లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 99.425 శాతం మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాస్ తెలిపారు.

సమాచార హక్కు సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

అర్వపల్లి : సమాచార హక్కు వికాస సమితి క్యాలెండర్లను మంగళవారం అర్వపల్లిలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఆ సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేముల రామ్మూర్తి, మండల అధ్యక్షుడు నర్సింగ వెంకటేశ్వర్లు, మారం వెంకట్‌రెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సమాచార హక్కు వికాస సమితి 2024 క్యాలెండర్లను సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి మంగళవారం నాగారం పోలీస్‌స్టేషన్‌లో ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సీఐ రఘువీర్‌రెడ్డిని, ఎస్‌ఐ పి.వెంకట్‌రెడ్డిని సమాచార హక్కు వికాస సమితి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి, జిల్లా కార్యదర్శి వేముల రాంమూర్తి, నాగారం మండల అధ్యక్షుడు చిత్తలూరి యాదగిరి, ఉపాధ్యక్షుడు తీగుళ్ల ప్రశాంత్, కార్యదర్శి కన్నెబోయిన అంజయ్య, బయ్యం వెంకన్న, ఆవుల వెంకన్న పాల్గొన్నారు.



అర్వపల్లి : క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు



నాగారంలో సమాచార హక్కు సమితి క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సీఐ రఘువీర్‌రెడ్డి

అసమానతలపై సరోజినీనాయుడు పోరాటం



మహిళా అధ్యాపకులను సన్మానిస్తున్న ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈఓ

కోదాడఅర్బన్ : సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అసమానతలపై పోరాడిన మహోన్నత వ్యక్తి కవయిత్రి సరోజినీనాయుడు అని ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్‌రావు అన్నారు. మంగళవారం సరోజినీనాయుడు జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దుర్గాప్రసాద్, మమతా, సునీత, వీరకుమారి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేత

మోతె : సిరికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్టు సహకారంతో గోల్‌తండా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకరి సురేష్ మంగళవారం ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు చేతులమీదుగా అందజేశారు. పదవ తరగతి ఫలితాల్లో 9.5 జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని సురేష్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీను, రాంబాబు, ఉషారాణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.